



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 13, అక్టోబర్ 2025


# పామాయిల్ ఫ్యాక్టరీ అధికారుల
# పనితీరు అభినందనీయం

- దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా మారనున్న తెలంగాణ..
- 10 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్...
- యూరియా వల్లనే క్యాన్సర్ మహమ్మారి ప్రబలుతుంది..
- పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



4 లో..

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ క్రషింగ్ సాధించిన ఘనత పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులకే దక్కుతుందని వారి పనితీరు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆయిల్ఫేడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ గేమ్ చేంజర్ గా ఆయిల్ ఫాం సాగు విజయపథంలో దూసుకు వెళుతుందని దేశంలోనే ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో ఖమ్మంకు నూతనశోభ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
  టీటీడీ దేవస్థానం నిర్మాణం పూర్తయితే
- జిల్లా ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి
- ఖమ్మంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



2 లో..



**ఖమ్మం సూర్య బ్యూరో**

కొత్తగా నిర్మించనున్న తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

- పూరిగుడిసె స్థాయి నుంచి పురప్రముఖుడిగా ఎదిగిన వైనం
- పజాసేవ, ఫెర్టిలైజర్ వ్యాపారరంగంలో ఎంతోమందికి ఆదర్శప్రాయుడు
- కాలినడక నుంచి మార్కెట్లో బెంజ్ కొనేస్థాయి వరకు ఎదిగిన పొద్దుటూరి
- యుక్తవయస్సు నుంచే సేవా కార్యక్రమాలు.. కరోనా కష్టకాలంలో తారాస్థాయికి
- తనను నమ్ముకున్న వారికోసం కడవరకు నడిచే నైజం పొద్దుటూరి సొంతం
- పముఖ వ్యాపార దిగ్గజం పొద్దుటూరి నాగేశ్వరరావుపై సూర్య ప్రత్యేక కథనం



2 లో..

## ఆర్యవైశ్యుల కలల సింహస్వప్నం
## పొద్దుటూరి నాగేశ్వరరావు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతిమనిషి జీవితంలో కష్టాలు సహజంగానే ఉంటుంటాయి. కానీ ఆకష్టాల కడలి ఈదలేక జీవితాన్ని సక్రమ మార్గంలో ఉన్నతస్థాయికి ఎదగాలనే తమ సంకల్పాన్ని కోల్పోయి అగమ్యగోచర స్థితికి చేరుకుని ఇబ్బందులు పడుతున్న కుటుంబాల కథలు అనేకం.

## పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే
# ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గత 21 నెలల్లో 12 కోట్ల 47 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టాం
- ఎదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం సూర్య బ్యూరో :**

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జెం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



# ఆర్యవైశ్యుల కలల సింహస్వప్నం పొద్దుటూరి నాగేశ్వరరావు











ఇలాంటి వారందరికీ జీవితం అంటే కష్టసుఖాలతో కూడిన అద్భుత ప్రయాణమని సంకల్పం బలమైనదైతే ఎంతటి కష్టాలైన మనల్ని ఏవీ చేయలేవని చదువు లేకున్నా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపిస్తున్నారు ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ ఫెర్టిలైజర్ వ్యాపారి, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, యువనేత పొద్దుటూరి నాగేశ్వరరావు. పొద్దుటూరి వీరభద్రం-ప్రమీల దంపతులకు ముగ్గురు సంతానంలో ఇద్దరు కుమార్తెలు కాగా నాగేశ్వరరావు ప్రథమ సంతానం.ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని కొరవి మండలం నల్లెలలో కొన్నేళ్లు ఉన్న నాగేశ్వరరావు కుటుంబం బయ్యారం గొల్లగూడెంలో కొన్నాళ్ళు కుటుంబపోషణకై జీవనోపాధి కోసం ఆనాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలం చిన్నమడపల్లి గ్రామానికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడి దాదాపు 35ఏళ్ళు అక్కడే నివాసం ఏర్పరచుకుని జీవనం సాగించారు. నాగేశ్వరరావు తండ్రి చిన్న కిరాణాబడ్డీ దుకాణం నడుపుతూ సైకిల్ పై కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించేవారు.పొద్దున్న వెళితే ఒళ్ళు హూనం అయ్యేలా కూరగాయలు అమ్మితే వచ్చిన అతికొద్ది పైకంతోనే కుటుంబ అవసరాలతో పాటు ముగ్గురుపిల్లలను చదివించి ఉన్నంతలో వారికి ఏలోటు లేకుండా చూసేవారు. ఇంటికి పెద్దకొడుకు కావడంతో ఇంటి ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ తనఇష్టాలను కాదనుకుని చిన్నచిన్న కోరికలను సైతం తన చెల్లెళ్లకోసం నాగేశ్వరరావు ప్రతీది త్యాగం చేసేవారు. దిగువ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయనకు బాల్యం నుంచే ఈపేదరికం నుంచి బయటకొచ్చి తనవాళ్ళను గొప్పగా చూస్తూ పేదలకు సేవచేయాలనే తలంపుతో ఉండేవారు. అందుకుగాను టీటీసీ వరకు చదువుకొన్న నాగేశ్వరరావు వ్యవసాయం మీదున్న మక్కువతో ఎరువుల రంగంలో ప్రభుత్వం ఇచ్చే డిప్లొమా కూడా పూర్తిచేసి వ్యవసాయం పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. ఇల్లందు పట్టణంలోనే ఫెర్టిలైజర్ ఎరువుల వ్యాపారి దుకాణంలో నాగేశ్వరరావు గుమస్తాగా చేరారు. గుమస్తాగా చేరిన మొదట్లో కనీసం సైకిల్ కూడా లేకపోవడంతో సింగరేణి మండలం చిన్నమడపల్లి నుంచి ఇల్లందుకు రానుబోను ఇరవైనాలుగు కిలోమీటర్ల దూరాన్ని సైతం లెక్కచేయకుండా కాలినడకనే వచ్చి పనిచేసేవారు. కొన్నాళ్ల తర్వాత కొత్త సైకిల్ కొనుక్కుని ఇల్లందు వచ్చి గుమస్తాగా పనిచేస్తూ అలా వచ్చిన కొద్దిడబ్బులను తనతండ్రికి అందజేసి కుటుంబ పోషణకు సహకరించడం ప్రారంభించారు. ఉదయం ఆరుగంటలకు ఇల్లందుకు సైకిల్ పై వస్తె గుమస్తాగా అన్నిపనులు ముగించుకుని ఇంటికెళ్ళేసరికి రాత్రి పన్నెండయ్యేది ఇలా రానుబోను 24కిలోమీటర్లు ప్రతిరోజూ సైకిల్ తొక్కుకుంటూ అనేక ఇబ్బందులను తట్టుకొని తన చిన్ననాటి కలలను నెరవేర్చుకునేందుకు అహర్నిశలు నాగేశ్వరరావు శ్రమించేవారు. కంటికి సరైన నిద్రలేకున్న శారీరకంగా ఇబ్బందులున్నా అన్నింటినీ భరిస్తూ తనకష్టాన్ని తనవాళ్ళకు తెలియకుండా తాను ఉన్నతమైన జీవనాన్ని గడపాలనే ఆకాంక్షతో ఆయన పడిన కష్టాలు వర్ణనాతీతం. ఇలా 2002లో ఇల్లందులో అడుగుపెట్టిన పొద్దుటూరి నాగేశ్వరరావు 12ఏళ్లు గుమస్తాగా పనిచేసిన అనుభవంతో తానుకూడా యజమాని అయ్యి నాలాంటి వారికి ఉపాధి కల్పించాలనే తలంపుతో ఇల్లందు పట్టణంలోనీ జగదంబ సెంటర్ సాయిబాబా గుడిదగ్గర స్వంతంగా ఎరువులరంగంలోకి దిగి వ్యాపారాన్ని ప్రారంభించారు. వ్యాపారాన్ని నడుపుతున్న సమయంలో తనదృఢ సంకల్పానికి దేవుని కృప, తల్లితండ్రుల ఆశీస్సులు తోడై వ్యాపారం ముడుపువ్వులు ఆరుకాయలుగా సాగింది. ఈ నేపథ్యంలో అన్నీ కలిసొచ్చి 2019లో ఇల్లందు పట్టణ నడిబొడ్డైన జగదంబ సెంటర్ సమీపాన నాగేశ్వరరావు ఓపెద్ద బహుళ అంతస్తును నిర్మించుకుని తన కలలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వచ్చారు. పూరిగుడిసె నుంచి సొంత బిల్డింగ్ సంపాదించే స్థాయివరకు, రేషన్ బియ్యం తినేరోజుల నుంచి వందలమందికి అన్నదానాలు చేసేస్థాయి వరకు, కాలినడక నుంచి మార్కెట్లో నేడు బెంజ్ కొనే రేంజ్ వరకు పొద్దుటూరి నాగేశ్వరరావు ఎదిగిన తీరు నేటి ప్రజలు, యువతకు ఎంతో ఆదర్శనీయం. ఎదగడానికి కుటుంబ పరిస్థితులు అడ్డుకావని, చదువు ఒకటే ఉజ్వల భవితకు కారణం కాదని ఇవేమీ లేకున్నాసరే మనిషి తల్చుకుంటే న్యాయమైన ధృఢసంకల్పం ఉంటే సామాన్య పేదవాడు అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగలడని పొద్దుటూరి నాగేశ్వరరావు నిరూపించారు. ఒకరివద్ద గుమస్తాగా కూలీకి పనిచేసి నేడు తననే వందలమంది ఆదర్శంగా తీసుకొని ఎరువుల వ్యాపారరంగంలో అడుగుపెట్టారంటే పొద్దుటూరి సృష్టించిన ఇంపాక్ట్ ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఇల్లందు నియోజకవర్గంలో 40 నుంచి 45ఊర్లు, 15మందివరకు సర్పంచులు, ఎంపీటీసీలు తనకు సపోర్ట్ చేస్తుంటారంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఎరువుల వ్యాపారంలో నేడు నంబర్ వన్ గా నిలిచిన చెక్కుచెదరని చరిష్మా నాగేశ్వరరావు సొంతం. ఇదేకోవలో 2023లో తన ఆర్యవైశ్యుల కోసం, పేదప్రజల కోసం ఏమైనా చేయాలనే తలంపుతో పనిచేస్తున్న ఆయన ఆర్యవైశ్య మహాసభ, ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఇల్లందు మండల అధ్యక్షులుగా గెలుపొందారు. ఏనాడూ మూలాలను మర్చిపోనీ పొద్దుటూరీ తనవద్దకు వచ్చే పేదరైతులకు రెండు, మూడుసార్లకు సరిపడేలా విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందజేస్తూ రైతుల కళ్లల్లో ఆనందం కోసం పరితపించే మహోన్నతవ్యక్తి పొద్దుటూరి. రైతులకు పెట్టుబడిగా ఇచ్చిన డబ్బులు లక్షల్లో రావాల్సి ఉన్నప్పటికీ బయట వేరే వ్యాపారులలా ఏఒక్క రైతును ఇబ్బంది పెట్టకుండా వ్యవసాయం కలిసొచ్చినప్పుడే ఇవ్వండని చెప్పి దేశానికి వెన్నుముక అయిన రైతుకు బాసటగా నిలుస్తు వస్తున్నారు. ఎంత వ్యాపారం చేసినా తక్కువ లాభాలను ఆశిస్తూ తనకు వచ్చిన రూపాయలో అర్ధరూపాయి దానధర్మాలకే కేటాయించడం ఆనవాయితీగా కొనసాగిస్తూ ప్రజల్లో ఎనలేని గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఇలా ప్రతిఏడాది అన్నదానాలు, ఎవరొచ్చినాసరే కాదనకుండా సహాయాలు, దుర్గమ్మ, వినాయకచవితి, బొడ్రాయి, విగ్రహ ప్రతిష్టలకు పొద్దుటూరి నాగేశ్వరరావు చేస్తున్న దానధర్మాలకు కొదవేలేదు. ఇవేకాకుండా అయోధ్య రామమందిరానికి, ఇల్లందు అయ్యప్ప ఆలయానికి విరాళాలు, లోకల్ టూ నాన్ లోకల్ ఎవరొచ్చి సహాయం అని అడిగినా కాదనకుండా ఇవ్వడం, నిరుపేదింటి ఆడబిడ్డ పెళ్లిఖర్చులు భరించడమేకాక బంగారు మంగళసూత్రాలు అందించడం, వృద్ధుల ఆసుపత్రి ఖర్చులు, పేద విద్యార్థుల చదువులకు ఇలా అనేకానేక గుప్తదానాలు చేస్తూ వస్తున్నారు. కుడిచేతితో చేసినసాయం ఎడమచేతికి తెలియకూడదనే సామెతను ఫాలో అవుతూ ఇప్పటికే సేవా కార్యక్రమాలకే కొన్నిలక్షల రూపాయలు స్వచ్ఛందంగా ఖర్చుపెట్టిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, యువకెరటం నాగేశ్వరరావు తన సేవాతత్పరతను కొనసాగిస్తున్నారు. యువతకు నాగేశ్వరరావు యూత్ ఐకాన్ గా మారారు. కరోనా సమయంలో పేదల పెన్నిధిగ నాగేశ్వరరావు కొనియాడబడ్డారు. ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు గెలుపులో సైతం పొద్దుటూరి కీలకపాత్ర పోషించారు. ఆర్యవైశ్య సంఘం, సంక్షేమం కోసం రూ 7లక్షలు, జిల్లా ఆర్యవైశ్య, ఫెర్టిలైజర్ భవనానికి రూ 5లక్షలు వితరణగా అందజేసి గతంలో ఎవరూ చేయనివిధంగా చేసిచూపించి అసలైన నాయకుడంటే నాగేశ్వరరావు అనేంతలా ఆర్యవైశ్యుల్లో పేరుప్రఖ్యాతలు ఘడించారు. తెలంగాణ ఆగ్రో ఇన్పుట్ డీలర్స్ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఇంచార్జిగా కొనసాగుతున్న నాగేశ్వరరావు కరోనా సమయం నుంచి స్వచ్ఛందంగా చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఇటీవలే నాగేశ్వరరావుకు భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య ఇంచార్జిగా పదవీ బాధ్యతలు అప్పగించడంతో ఆర్యవైశ్యుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఎంతో పేరుగాంచి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచిన పొద్దుటూరి నాగేశ్వరరావు సమాజసేవకు మరింతగా పాటుపడేందుకు దేవుడు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని భవిష్యత్తులో ఆయనకన్న కలలన్నీ సాకారం కావాలని సూర్య పత్రిక మనసారా కోరుకుంటూ అభినందిస్తోంది.

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో ...

ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కావలసిన స్థలాల సేకరణ కోసం ఆదివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దేవాలయంకు సరిపడ అనువైన భూమి కోసం అధికారులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం, అల్లీపురం లోని ప్రభుత్వ భూములు, అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలాల సేకరణ సాధ్యాసాధ్యాలపై మ్యాప్ లను పరిశీలన చేసి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం పలు స్థలాల ప్రతిపాదనలు పరిశీలించామన్నారు. టీటీడీ దేవస్థానం ప్రాశస్త్య ప్రమాణాలకు అనుగుణంగా రహదారి సామీప్యత, ఆలయంతో పాటు ఎక్కువ సంఖ్యలో వసతి గృహాల ఏర్పాటు అనుకూలత ఆధారంగా రెండు, మూడు స్థలాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. టీటీడీ అధికారులు, స్తపతి, పండితులు ఖమ్మం నగరానికి వచ్చి ప్రతిపాదిత స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆలయంకు అనువైన భూమిని ఖరారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీహాపరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బిసి కాలనీ నుండి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గడిచిన 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు.హాగత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలనుహామలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం, ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, నిరుపేదలకు నూతనంగా 17 లక్షల రేషన్ కార్డుల పంపిణీహాంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారంహాష్టం లోని 25 లక్షల పైగా రైతులకుహా21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేశామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు.హామన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతలలో రాజకీయాలకతీతంగా సొంత ఇండ్లు ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,హాకోటి 71 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం కోదాడ రోడ్డు కనెక్టివిటీ వస్తుందని అన్నారు. మంత్రి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలో అదనపు నిధులు మంజూరు చేసుకుంటూ కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో అదనపు సౌకర్యాలైన డ్రైయిన్, త్రాగునీరు, అంతర్గత రోడ్ల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమ అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇళ్ళని మంత్రి, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిర్మాణ పనులు పూర్తిచేసి, పేదలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏదులాపురంహామునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-**
2001-2002వ సంవత్సరంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ ఏడాది బ్యాచ్ వారందరూ హాజరైన ఈ వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అనంతరం విద్యనేర్పిన గురువులను శాలువాలు, భారీగజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెండేకంట్ల యాకయ్య దొర మాట్లాడుతూ..తమ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాము చదువుకున్న రోజులు వెలకట్టలేనివని అవి తిరిగిరాని మర్చిపోని జ్ఞాపకాలన్నారు. దాదాపు 23ఏళ్ల తర్వాత ఏర్పాటు చేసుకున్న ఈ ఆత్మీయ సమ్మేళనానికి 70 మందివరకు తమ మిత్రులు హాజరవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమదగ్గర విద్యనభ్యసించి నేడు రాజకీయ నాయకులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, వ్యాపారులుగా స్థిరపడినందుకు మిక్కిలి ఆనందంగా ఉందని ఆనాటి కళాశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆనాటి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు, సాగర్, వేణుగోపాల్, సోమేశ్వర్రావు, జగన్, చంద్రశేఖర్, భూపాల్, రాములు, పూర్వవిద్యార్థులు పెండెకట్ల యాకయ్య దొర, శోభన్, రాంబాబు, శ్రీను, మధు, విజయ్, సారయ్య, కుమార్, మమత, సమత, శ్రీలత, భాను, మనుసర్భి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ తో ఉజ్వల భవిష్యత్తు

**రాష్ట్ర బాక్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి**



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- విద్యార్థులకు చదువుతో పాటు బాక్సింగ్ క్రీడ వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ శిక్షణ తరగతుల పర్యవేక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఆయన కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో, రామవరంలో బాక్సింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని కొన్ని చిన్న దేశాల పేర్లను సైతం గుర్తు పెట్టుకోవటానికి అక్కడి ప్రజలు క్రీడల్లో రాణించడమే కారణమన్నారు. బాక్సింగ్ సాధనలో భాగంగా విద్యార్థులకు బాక్సింగ్ లో గెలుపొందుటకు మెలుకువలు నేర్పించారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లోను ప్రోత్సహించాలని కోరారు. ఒలింపిక్స్ లో కూడా బాక్సింగ్ క్రీడ వున్నందున క్రీడకారులకు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం,రామవరం,భద్రాచలం ప్రాంతాల్లో బాక్సింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, త్వరలో ఇల్లందు,మణుగూరులలో బాక్సింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శివ సుబ్రమణ్యం,కోచ్ లు ఈశ్వర్, సాగర్, కిరణ్, శ్రీమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి దామోదర్ రెడ్డి చిత్రపటానికి లేళ్ల వెంకటరెడ్డి నివాళి

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి,నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నేత స్వర్గీయ రామిరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి నివాళులర్పించారు. ఆదివారం దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వెంకటరెడ్డి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దామోదర్ రెడ్డి అకాల మరణం పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని రామయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ లాలు నాయక్, రామిశెట్టి నాగేశ్వరరావు, రిటైర్డ్ ఏఎస్సై హత్తిరామ్, ధర్మరాజుల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్ లో పూజా సామాగ్రి దుకాణం ప్రారంభం

**-పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలోని కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం శ్రీ పూజా సామాగ్రి జనరల్ స్టోర్స్ పూజా దుకాణాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సిఈఓ లక్ష్మీనారాయణ, నాయకులు కొండం వెంకన్న, ఎస్వీఆర్కే ఆచార్యులు, జమ్ముల సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో మడత



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**-మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు ఇల్లందు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజల భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్లో తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## దామోదర్ రెడ్డి సంతాప సభలో మంత్రి పొంగులేటిని కలిసిన ఇబ్రహీం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-తుంగతుర్తిలో జరిగిన దివంగత మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అక్కడికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# అక్రమార్కులు బరితెగిస్తున్నారు

**-నకిలీ వే బిల్లులతో..**
**ప్రభుత్వ ఖజానాకు గండి**
**-నిద్ర నటిస్తున్న టిజిఎండిసి అధికారులు**
**-బయటపడ్డ రామానుజవరం ర్యాంపు నకిలీ వే బిల్లు వ్యవహారం**
**-బయటకు రాని మిగతా ర్యాంపుల అక్రమాలు ఎన్నో..?**
**-కొనసాగుతున్న విచారణ**





మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)-ఇసుక అక్రమార్కులు బరితెగిస్తున్నారు.కొత్త కొత్త దందాలను వెతుక్కుంటున్నారు.పట్టపగలే అందరూ ఉండగానే లారీ డ్రైవర్ నకిలీ వే బిల్లుతో లారీలో ఇసుకను లోడు చేసుకుని వెళ్లేంతవరకు వచ్చారంటే...గతంలో కూడా నకిలీ వే బిల్లులతో లారీలు ఇసుకను తలించారనడంలో ఏ సందేహం లేదు.అసలు మణుగూరు రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి నకిలీ వే బిల్లులతో లారీలు హైదరాబాద్ వరకు వెళ్తున్నాయంటే ఎవరి హస్తం లేకుండా లారీలు వెళ్ళే అవకాశమే ఉండదు. ఇసుక క్వారీలో ముగ్గురు టిజిఎండిసి సిబ్బందితో పాటు గుమస్తాలు మిషిన్ ఆపరేటర్ తో సహా సుమారు ఆరు నుండి ఏడుగురు సిబ్బంది ఉండి కూడా నకిలీ వే బిల్లును ఎందుకు గుర్తించలేకపోయారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.మణుగూరు మండలంలోని రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి నకిలీ వే బిల్లుతో లోడై వెళ్తున్న లారీ మాత్రమే పోలీసులకు



చిక్కింది. ఇంకా మణుగూరు మండలంలో నడుస్తున్న ఇసుక ర్యాంపులపై అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

# పామాయిల్ ఫ్యాక్టరీ అధికారుల పనితీరు అభినందనీయం





ప్రతి ఏటా లక్ష కోట్ల విలువగల పామాయిల్ దిగుమతిని చేసుకుంటున్నామని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆయిల్ ఎక్స్ ట్రాక్షన్ రేట్ ఓ ఈ ఆర్ బెంచ్ మార్క్ గా పామాయిల్ గెలల ధరలు నిర్ణయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో పది లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసే దిశలో టార్గెట్ చేసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు ఎరువుల వాడకాలను తగ్గించి సేంద్రియ ఎరువులు పై దృష్టి సారించాలని ఈ క్రమంలోనే ప్రస్తుతం రైతులు వాడుతున్న యూరియా వలన క్యాన్సర్ వ్యాధి ప్రబలుతుందని కాబట్టి ఎటువంటి మందులు లేకుండా నాణ్యమైన పంటలను పండించాలని ఆయన రైతులను కోరారు. రానున్న తరాలకు నికార్సైన ఆరోగ్యాన్ని అందించడం మన చేతుల్లోనే ఉందని పంజాబ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రం క్యాన్సర్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన రైతులకు సూచించారు. ఈ దిశలోనే ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల శ్రేయస్సు కొరకు నిత్యం శ్రమిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులను ఆయన అభినందించారు.

**-పామాయిల్ అధికారుల కృషితోనే మూడు లక్షల క్రషింగ్ రేటు పెరిగింది-ఎమ్మెల్యే జారే**

అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ దినదిన అభివృద్ధి చెందుతూ అక్టోబర్ 10వ తేదీ నాటికి మూడు లక్షల ఫ్రూట్ క్రషింగ్ రేటు పెరగటం అధికారుల సమర్ధవంతమైన పనితీరుకు నిదర్శనమని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితానికి ఎదుగుదలకు తనకున్న నాలుగు ఎకరాల పామాయిల్ తోట బంగారు బాటలు వేసిందని అన్నారు తాను కష్ట కాలంలో ఉన్నప్పుడు పామాయిల్ పై వచ్చే ఆదాయం తోనే రాజకీయంగా ముందుకు వెళ్లానని ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు అన్ని విధాల అభివృద్ధి చెందటానికి కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరిత్రలో మిగిలిపోతారని ఈ క్రమంలోనే అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో వెనకబడిన గ్రామాలను దత్తత తీసుకొని సౌకర్యాలు కల్పించాలని మంత్రి తుమ్మల సమక్షంలో పామాయిల్ అధికారులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు.

**-దున్నకుండా వ్యవసాయం చేస్తున్న మహారాష్ట్ర రైతు చంద్రశేఖర్**

ఎటువంటి పంటకైనా దున్నడం లేకుండా గత 35 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న మహారాష్ట్రకు చెందిన రైతు చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయంలో సక్సెస్ రావాలంటే ఆర్గానిక్ ఎరువులు వాడటం మంచిదని భూములను దునటం వలన భూసారం దెబ్బతిని పర్యావరణానికి ఉప్పు వాడటం కాకుండా భూసారం సమృద్ధిగా ఉంటుందని అన్నారు పంటతోపాటు కలుపు మొక్కలు కూడా భూమిలోనే కుళ్ళిపోయేలా చూడాలని దొనటం వలన సూక్ష్మజీవులు నశించిపోయి భూమి బరువెక్కుతుందని దీనివలన పంటలు పెరగపోవడం జరుగుతుందని అన్నారు తన 35 సంవత్సరాల వ్యవసాయ రంగంలో ఆర్గానిక్ ఎరువులు వాడటంతో పాటు దొనకొండ వ్యవసాయం చేస్తున్నందుకే తనకు సక్సెస్ రేట్ పెరిగిందన్నారు.

**-అంతర పంటలతోనే అధిక లాభాలను గడించవచ్చు-కలెక్టర్ జితేష్ వి పాటేల్**

జిల్లాలో ఉన్న రైతులు పామ్ ఆయిల్ తో పాటు అంతర పంటల వైపు మొగ్గుచూపి అధిక లాభాలను పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు అన్ని పంటలకు అవకాశం ఉన్న భూములు జిల్లాలో అధికంగా ఉన్నాయని కనుక పామాయిల్ తో పాటు వెదురు, మునగ, పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని తెలిపారు. అంతర్ పంటలకు ప్రాధాన్యతనిస్తూ అధిక ఆదాయ మార్గాల కోసం ప్రభుత్వం సబ్సిడీలో ఇచ్చే పుట్టగొడుగులు, పట్టుపురుగుల పెంపకాలపై దృష్టి సారించాలన్నారు. ఈ దిశలోనే పామాయిల్ సాగుచేసే రైతులు పామాయిల్ పంటపై వచ్చే ఆదాయాన్ని అధిక ఆదాయం కోసం మార్గాలు చూసుకోవాలన్నారు. రానున్న రోజులలో పూర్వం లాగా ప్రతి ఒక్కరు వ్యవసాయంపై దృష్టి సారిస్తారని వ్యవసాయం లేకపోతే దేశం అభివృద్ధి చెందదన్నారు. అనంతరం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ అధికారులకు సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఆయిల్ ఫెడ్ జిఎం సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, అప్పారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, సొసైటీ కమిటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, స్థానిక నాయకులు రావు గంగాధరరావు, రైతులు ఆళ్ల జంగం, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో కిరాణ షాపులలో కాలం చెల్లిన తినుబండారు చిప్స్ అమ్మకాలు

-నిద్ర వ్యవస్థలో సంబంధిత అధికారులు
-చిన్నారుల ఆరోగ్యాలతో చెలగాటమా
-ముంచుకొస్తున్న ప్రమాదాలు
-ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారుల తనిఖీలు శూన్యం...?







ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల కేంద్రంతో పాటు మర్కోడు పలు గ్రామాలలో కాలం చెల్లిన తినుబండరాలు చిప్స్ ప్యాకెట్లు జోరుగా వ్యాపారులు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. తనిఖీ చేసే ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు నిద్ర ఉండటంతో వ్యాపారులకు కాలం చెల్లిన పదార్థాలు కనిపించడం లేదా అమ్మకాలు చేస్తే మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నారు. మండలంలో ఎక్కడ చూసినా ఏ కిరాణ షాప్ లో చూసిన కాలం చెల్లిన తిను పదార్థాలు విక్రయాలు జోరుగా జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దీంతో విద్యార్థులు చిన్న పిల్లలు కిరాణ షాపులో కాలం చెల్లిన తినుపదార్థాలు భుజించి అనేక రోగాల బారిన పడుతున్నట్లు మండలంలో జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా పెద్ద వ్యాపారులే కాలం చెల్లిన తిను పదార్థాలు విక్రయించడంతో, చిన్న చిన్న వ్యాపారులు సైతం ఆ కాలం చెల్లిన తిను పదార్థాలను చిప్స్ గుట్కా లాంటివి వీధి వీధినా వాడవాడనా విక్రయిస్తున్నారు. మండలంలో నిఘానేత్రం నిద్ర ఉండటంతో వ్యాపారులకు కలిసివచ్చే కాలంగా మారిపోయింది.ఏజెన్సీ ప్రాంతాల్లో అమాయక గిరిజనులు గిరిజనేతరులు కూడా కాలం చెల్లిన పదార్థాలను భుజిస్తూ వ్యాపారులను ప్రశ్నించలేకపోతున్నారు. దీంతో వ్యాపారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దీంతో చేసేదేం లేక ఏజెన్సీ ప్రాంత వాసులు బతుకు జీవుడా అంటూ కాలం చెల్లిన పదార్థాలని ఎక్కువ మొత్తంలో చిన్నారులు కొనుగోలు చేస్తూ బుజిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సంబంధిత నిఘానేత్ర అధికారులు స్పందించి ఆళ్లపల్లి మండలం పై విస్తృతంగా వ్యాపార కేంద్రాలపై తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన పదార్థాలకు స్వస్తిపలకాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## యన్.యమ్.డీ.సి ప్లాంట్ పునరుద్ధరణకు కృషి చేస్తాను -మంత్రి పొంగులేటి

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టి నాయకులకు హామీ ఇచ్చారు. ఆదివారం పాల్వంచ కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జాలె జానకి రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. పాల్వంచ పట్టణంలోని యన్. యమ్. డీ. సి ప్లాంట్ 450 ఎకరాల గల ప్లాంట్ ఖాయిలాపడడం వల్ల ఉపాధి కోల్పోతున్నామని, గతంలో వున్న ప్లాంట్ ను అభివృద్ధి చేసి పునరుద్దరించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి వచ్చే నెలలో సీ. యం. డీ తో మాట్లాడి ప్లాంట్ అభివృద్ధికి కృషి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు.ముందుగా మంత్రికి బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణోత్ బాలు నాయక్, యర్రంశెట్టి ముత్తయ్య, బాణోత్ రాము నాయక్, షక్రునాయక్, రవి నాయక్ లు పాల్గొన్నారు.



# 50 డివిజన్ లో ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
ఎఐసిసి-పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్లు నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంతకాల సేకరణ నిర్వహించారు.అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యుపజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రి తుమ్మల పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకెసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చర్చ సమావేశం




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండల బీసీ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ ల అంశంపై సోమవారం చర్చ సమావేశం నిర్వహించనున్నారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని వంగ సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు బీసీ రిజర్వేషన్, రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగాల అంశాలలో బీసీల వాటా పై చర్చించడానికి సమావేశం నిర్వహించనున్నారు. 33 గ్రామపంచాయతీల్లోని బిసి యువజనలు, మహిళలు, మేధావులు, ఉద్యోగులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు తరలివచ్చి ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నగరంలో ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఎఐసిసి-పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్లు నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది.. అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యుపజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాబు మరియు టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రివర్యులు తుమ్మల గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కెకెసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల



నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులకు శుభాకాంక్షలు..

**-సయ్యద్ మొహినుద్దీన్ వలిమా మహోత్సవ వేడుకకు హాజరై బ్లెస్సింగ్స్ అందజేసిన ఆర్ పి వి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ప్రముఖ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ నజీబ్ కుమారుడు సయ్యద్ మొహినుద్దీన్ వలిమా మహోత్సవ వేడుక ఖమ్మం నగరంలోని టీ ఎన్ జీ ఓ స్ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈవేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.అబ్దుల్ వధూద్ అహ్మద్. సీనియర్ అడ్వకేట్ జియా, ఇబ్రహీం, జర్నలిస్ట్ జానీపాషా, తదితరులు హాజరయ్యారు.

# పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఆర్ధిక సహాయం

**-టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు మానవత్వం చాటుకొన్నారు.ఖమ్మం నగరంలో స్థానిక జడ్పీ సెంటర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ముస్లిం షేక్. మదార్ తన కూతురు సబీయా బేగం వివాహానికి రూ. 25,000/-ల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. ఖమ్మం నగర పరిధిలో సుమారు మూడు వందల పైబడి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల పూలు, పూల దండలు, పూల బోకేలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. పూల వ్యాపారుల కుటుంబాల్లో జరిగే శుభ కార్యాలకు ఈవిధంగా ఆర్ధిక



సహాయం అందించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు షేక్. మైముద్, కార్యదర్శి ఆర్ పీటర్, కోశాధికారి శాబాస్ అహ్మద్, కన్వీనర్ షేక్. ముజాయిద్దిన్, కార్యవర్గ సభ్యులు షేక్ నాగుల్ మీరా, వై వినోద్, డి.శేఖర్, షేక్. ఈసూబ్, కృష్ణ వేణి, లాల్ బీ, జానిబీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ..

**-ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ.... ఈరోజు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన, అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలం నుండి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి , అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు భారీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని తరలి రావాలని .ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి కందికట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు .

# నగరంలో ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఎఐసిసి–పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రితుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్ల నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది.. అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యుపజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాబు మరియు టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రివర్యులు తుమ్మల గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కెకేసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలో ఉదయం 09 :00 గం నుండి 12:00 వరకు33/11 %ఖఎ% పెద్ద తండా సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి జలగం నగర్, ఫీడర్ లో మయింటెన్స్ కలదు.కావున బిషప్ హౌస్ ఏరియా,సాయి ప్రభాతనగర్, నాయుడు పేట, లుంబినివనం , అభయ టౌన్షిప్, కేబీఆర్ నగర్ , పంచాయితీలా పరిధి లలో ఏఈ విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది ,కావున గృహ వినియోగదారుల , వ్యాపార వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏఈ ప్రభాకర్ కోరుతున్నాము.

# ఓటు చోరీ పై సంతకాల సేకరణ

## – ఓటు దొంగతనాన్ని ఆపండని దరఖాస్తులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ... మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఓట్ చోరీ ఉద్యమ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. వివిధ పద్ధతుల ద్వారా లక్షలాది ఓట్లు చోరీకి గురయ్యాయని చోరీ ఉద్యమం ద్వారా బిజెపి చేసిన మోసాన్ని ఎండగట్టి వారు చేసిన తప్పులను దేశ ప్రజలు ముందు దోషులుగా నిలబట్టాలని డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపుమేరకు పెనుబల్లి మండలంలో ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతుగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించి ప్రతి పౌరుడితో సంతకాల సేకరణ చేపట్టారు. స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులకు ఓటు చోరీ ఉద్యమ దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... పెనుబల్లి మండలంలో 33 గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ ఉద్యమ కార్యక్రమం ప్రజలకు వివరించి సంతకాలతో కూడిన మా ఓట్ల దొంగతనాన్ని ఆపండన్న దరఖాస్తులు సేకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఓటరు జాబితాలో చాయా చిత్రాలతో సహా కీలక వివరాలు లేవని ఓటర్ల జాబితాలో నుండి లక్షలాది పేర్లు తప్పి పోయాయని అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేపట్టిన ఓటు చోరీ ఉద్యమం ద్వారా ప్రజల సంతకాల సేకరణతో భారత ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగినేని రమేష్, గూడూరు మాధవరెడ్డి, పోతురాజు కిషోర్, గాయం రమేష్, దొంతు మాధవరావు, నరసింహస్వామి, భూఖ్య ప్రసాద్, బల్లి కాసులు, చిలక బత్తుల చెన్నారావు, ఆదినారాయణ, తన్నీరు బాలకృష్ణ, సుబ్బారావు, భోగి హనుమంతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పట్టణ ఎలక్ట్రిషన్ల అడుహాక్ కమిటీ ఎన్నిక

## : రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య వెల్లడి..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంక్షేమ సంఘం అడహక్ కమిటీని ఆ కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడలు అంజయ్య ప్రకటించారు. ఆదివారం పట్టణంలోని ఎంబి గార్డెన్స్ లో జరిగిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ల అందరి మనోభావాలు గుర్తించి నూతన కమిటీ ఎన్నుకోవాలని ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల మధ్య సమన్వయం కొరవడంతో నూతన కమిటీ ఎన్నిక వాయిదా పడిందని తెలిపారు.. ఈ కారణంగా పట్టణ ఎలక్ట్రిషన్ల సంక్షేమం దృశ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను అడహాక్ కమిటీని ఎన్నిక చేశామన్నారు. ఈ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎస్కే హాసీం షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా భాషా రాము, కోశాధికారిగా సిహెచ్ ప్రభాకర్ రావు లను ప్రకటించారు. ఈకమిటీ ద్వారా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే హాస్యం షరీఫ్, కోశాధికారి ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరిచిన పోలీస్ కానిస్టేబుల్

-అదనపు కట్నం కోసం వేధింపులు, -భార్య పై విచక్షణా రహితంగా దాడి

-వేరే స్త్రీ తో అక్రమ సంబంధం, భార్య దగ్గర అనుచిత ప్రవర్తన

-కాళ్ళు పట్టుకొని వదిలిపెట్టమని వెడుకున్నా కనికరించని రాక్షసుడు

-ఒళ్లంతా పిడిగుద్దుల తో గాయాలు, స్పృహ కోల్పోయేలా కొట్టిన నరరూప రాక్షసుడు

-డిప్యూటీ సిఎం గారి ఇలాకాలో దళిత స్త్రీ కి రక్షణ కరువు,-ఉన్నతాధికారుల మాటలు లెక్కచేయని ర(బ)క్షకుడు

-చేసేది పోలీస్ డ్రైవర్ ఉద్యోగం, ఇంట్లో చేసేది గూండాగిరి

-పడక గది లో సీసీ కెమెరాలు, కెమెరాల ముందే భార్యతో కాపురం

-వివస్త్రను చేసి మరీ దాడి చేసిన కాకిచకుడు, -మానవత్వం మరిచిన పోలీస్ కానిస్టేబుల్

**ఖమ్మం,సూర్య క్రైమ్ న్యూస్**





గత ఏడేళ్లుగా అక్రమ సంబంధాలు పెట్టుకొని ,అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా,శారీరకంగా వేధిస్తున్న కీచక భర్త వనమా శ్రీకాంత్ అనే ఏ ఆర్ కానిస్టేబుల్ పై ఖమ్మం మహిళా పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది.ఖమ్మం జిల్లా మధిర పట్టణం లోని బంజార కాలనీ కి చెందిన ఏ ఆర్ కానిస్టేబుల్ వనమా శ్రీకాంత్ తో 7 సంవత్సరాల క్రితం హన్మకొండ కి చెందిన మౌనిక తో వివాహం జరిగింది. శ్రీకాంత్ తో పాటు అతని తల్లి నాగమణి భార్య మౌనిక ముగ్గురు కలిసి మధిరలోని శ్రీకాంత్ వాళ్ళ ఇంట్లోనే జీవనం సాగించారు.గత కొన్ని సంవత్సరాలుగా అదనపు కట్నం కొఱకు శ్రీకాంత్ అతని తల్లి నాగమణి లు ఇద్దరూ కలిసి మౌనిక ను అదనపు కట్నం కోసం కొడుతూ,వేధింపులకు గురిచేస్తుండటంతో పలుమార్లు పంచాయితీలు చేసినా కానిస్టేబుల్ శ్రీకాంత్ ప్రవర్తన లో మార్పు లేకపోవటంతో భార్య మౌనిక వెళ్లి పోలీసు ఉన్నతాధికారులను కలిసి తన గోడును చెప్పుకోవటం తో వారు శ్రీకాంత్ మరియు అతని తల్లి నాగమణి ఇరువురి తో మాట్లాడి మౌనిక ను వారితో పాటు మధిర పంపించారు. పోలీసు ఉన్నతాధికారులు చెప్పినా శ్రీకాంత్ ప్రవర్తన లో మార్పు రాకపోగా శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు శ్రీకాంత్ మౌనికను ఇంట్లో గడియ పెట్టి మరీ సుమారు రెండు గంటలపాటు కొట్టినట్లు శనివారం ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసి బాధితురాలు గోడు వెల్లబుచ్చుకుంది ,చలించిపోయిన ఇన్స్పెక్టర్ ఎన్.చిట్టిబాబు వెంటనే స్పందించి కేసు పూర్వపరాలు తెలుసుకుని ఏ ఆర్ కానిస్టేబుల్ వనమా శ్రీకాంత్ మరియు అతని తల్లి వనమా నాగమణి లపై పలు సెక్షన్ల క్రింద కేసునమోదు చేసి, మౌనికను వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించారు.


# LOST OF PASSPORT

## ప్రకటన

నేను అనగా బాదం పవన్ కుమార్ (BADAM PAWAN KUMAR) తండ్రి : బాదం బాలస్వామి (BADAM BALASWAMI ) Present: R/o H. No: 12-330/5/2/A/1 లడక బజార్, అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా, మధిర ఖమ్మం జిల్లా తెలంగాణ, 507203. నా యొక్క ఇండియన్ పాస్పోర్ట్ No F 4270187. నేను మధిరలో మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ కాపీల కోసం బైక్ పై వెలుచుండగా మార్గమధ్యంలో బ్యాగు జారిపోయి అందులో ఉన్న నా పాస్పోర్ట్ మిస్ అయినది ఎవరికైనా దొరికినట్లయితే NO 9989652134 నెంబర్ లో సంప్రదించగలరు

ఇట్లు

బాదం పవన్ కుమార్

S/o బాదం బాలస్వామి

R/o మధిర

# అభివృద్ధి, సంక్షేమం మా రెండు కళ్ళు...

## -మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
నూతనంగా ఏర్పడినటువంటి ఏదులాపురం మున్సిపాలిటీలో మౌలిక వసతులకు పెద్దపీట వేశామని, మరికొద్ది రోజుల్లోనే ఈ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా చిన్నవెంకటగిరిలో వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఖమ్మం – కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు రూ. 1.71కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చినవెంకటగిరిలో రానున్న కాలంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రహదారుల పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు దృతరాష్ట్ర పరిపాలన అంతమొందించి ప్రజా పరిపాలన తీసుకొచ్చారని వారందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామన్నారు. ఇది పేదలకు అండ దండలు గా ఉండే ప్రభుత్వమని తెలిపారు. ఆనాటి పాలకులు రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన, రైతును రాజును చేసేందుకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో ఒక్క ఇల్లు ఇవ్వలేదని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఏ కార్యక్రమం జరిగిన



ఇందిరమ్మ ప్రభుత్వాన్ని దీవించాలన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వండి..**

చినవెంకటగిరి కోదాడ ప్రధాన రహదారి పక్కనే అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వెంటనే నిర్మాణం చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్‌కు సూచించారు. వైఎస్ఆర్ హయాంలో నిర్మించతలపెట్టిన అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి పరిశీలించారు. ఇంత మంచి భవనాలను అసంపూర్తిగా వదిలేయడం కరెక్ట్ కాదని పేదలకు ఇచ్చేందుకు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆర్డీవో నరసింహారావు, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఏఎమ్సీ చైర్మన్ హరినాథ్ బాబు, కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, అంబటి సుబ్బారావు, ధరావత్ రామ్మూర్తి నాయక్, తమ్మినేని నవీన్, వెంకటనారాయణ, మొండెం వెంకటేష్, ఆశోక్నాయక్, రాజశేఖర్రెడ్డి, దివ్య, రాణేరు యాదగిరి, మురళి తదితరులు ఉన్నారు.

# ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
స్థానిక ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు .గత సంవత్సరం ఈశ్వర్ జ్యువెలర్స్ బంగారం ,వెండి నగల షోరూం ఘనంగా ప్రారంభించడం జరిగి ంది. ఈ సంవత్సర కాలం పాటు బంధుమిత్రుల శ్రేయోభిలాషుల సహకారంతో ప్రథమ వార్షికో త్సవం జరుపుకుంటున్నామమని నిర్వాహకులు పేర్కొన్నారు.అందరి సహాయ సహకారం ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఇదే విధంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ జ్యువెలర్స్ ఎం.డి తురికేపల్లి.సుజాత ,శరభలింగం ,లతా నాగ వెంకట అమిత్ ,ఉమా మహేష్ ,దండమూడి గిరిజ, రాము రాజేష్, మోహన్ బాబు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# బోళ్ళ గంగారావుకు ఘన సన్మానం



**వైరా సూర్య ఆర్సిః**
వైరా మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన బోళ్ళ గంగారావు కి ఆదివారం అనగా 12-10- 2025 నాడు సాయంత్రం తన పదవ తరగతి మిత్రులు 1987- 88 వ సంవత్సరం చదివిన మిత్రబృందం చిరు సన్మానించడం జరిగినది. ఈ చిరు సన్మానంలో గ్రంధి లక్ష్మీ నరసయ్య, మిట్టపల్లి.సైదేశ్వరరావు,దనాలకోటదుర్గాప్రసాద్ ,మిట్టపల్లిరాము,ఊటుకూరు.రామారావు,నంబూరినరసింహారావు, దేవత కిషోర్, ఎస్ కే జానీ, గండు యాదగిరి ,కష్టాల శ్రీనివాసరావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొల్లి.హనుమంతరావు. సిరిపురపురవి తదితరుపాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్లు మరమ్మతులు చేపట్టండి

## :-కంకణాల అర్జున్ రావు, ఎలదండి బాబు డిమాండ్





**వైరా సూర్య ఆర్ సిః-**
వైరామండలంతాటిపూడి,సోమవరం, వైరా పట్టణంలో ఆర్ అండ్ బిరోడ్లువర్షాలకు గుంటలుపడి శిథిలావస్థకు చేరుకున్నాయని, కనుక అధికారులు తక్షణమే మరమ్మతులు చేసి ప్రయాణానికి అనుకూలంగా సౌకర్యంగాంతంగా చర్యల చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కమిటీ కార్యదర్శికె అర్జున్ రావు, మండల కార్యదర్శి ఎలదండి బాబు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో బోనకల్లు, మధిరవెళ్లే రహదారులు వర్షాలకు పెద్దపెద్ద గోతులుగా ఏర్పడి, పగలు రాత్రి వేళల్లో ప్రయాణాలు చేసే బాటసారులకు ప్రమాదాలు జరిగే వృక్షవాతపడే అవకాశాలు ఉన్నాయని, తక్షణమే ఆ రోడ్లను మరమ్మతుల చేసే ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట దేవరపల్లి హైవే రోడ్డు సోమవారం సర్వీస్ రోడ్డు వద్ద కూడా రోడ్డు గుంటల పడి, స్పీడ్ బ్రేకర్ల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, లారీలు బస్సులు కంటైనర్లు నిత్యం రాకపోకలు సాగుతున్నాయని, రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతు న్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా తాటిపూడి గ్రామం వద్ద కిలోమీటర్ వరకు రోడ్డు పూర్తిగా ధనసమైందని, నెల క్రితం బైకు ప్రమాదం జరిగి,ఒక యువకుడు చనిపోయినాడు అని వారు తెలిపారు.

# ఘనంగా జర్నలిస్టు శ్యామ్ జన్మదిన వేడుకలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి ప్రజా దర్బార్ మధిర నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ కటికల శ్యామ్ జన్మదిన వేడుకలు ఆదివారం మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ చేతులమీదుగా కేక్ కట్ చేయించి, శ్యామ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, సాధు విజయ్, మిరియాల శ్రీనివాసరావు అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు జర్నలిస్టులు వేములకొండ రాము, దూబాసి రాజేష్, పసుపులేటి శ్రీనివాసరావు, గణేష్, వేముల నవీన్, కోట వెంకటల్, కోన నరసింహారావు, కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

## -అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

## -ఎస్ ఐ వీరేందర్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లే కుండా అక్రమంగా ఇసు కను తరలిస్తున్న 3 ట్రాక్ట ర్లను చింతకాని ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు మరియు ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.



# ట్రుజాన్ సోలార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## -శ్రీ కావేరీ ఎంటర్ప్రైజెస్ ఎండీ పటేల్ కామేష్,సీఈవో పోనుగోటి సంపత్ నాయుడు



ఎండీ పటేల్ కామేష్



సీఈవో పోనుగోటి సంపత్ నాయుడు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సౌర శక్తి వినియోగంపై జిల్లా ప్రజల్లో అవగాహన కల్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కుసుమ్ యోజన, ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకాల ద్వారా జిల్లా ప్రజలకు సబ్సిడీతో కూడిన సోలార్ సిస్టంని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేవలందించేందుకుగాను పాల్వంచ పట్టణంలో శ్రీ కావేరి ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో ట్రుజాన్ సోలార్ సేవలు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అ సంస్థ ఎండీ, సీఈవోలు పటేల్ కామేష్, పొనుగోటి సంపత్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక, రైతాంగ రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సౌర శక్తి వినియోగం (సోలార్ ఎనర్జీ) దాని ఉత్పత్తి ఎంతో అవసరం ఉందనే ఉద్దేశంతో 16 సంవత్సరాల పైబడి సోలార్ రంగంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన ట్రుజాన్ సోలార్ సేవలు జిల్లా ప్రజల చెంతకు చేర్చడం జరిగిందని, ఉష్ణోగ్రతల రీత్యా సోలార్ ఉత్పత్తికి జిల్లా అనువైన ప్రదేశం అని గృహ అవసరాలకు అయ్యే ఉత్పత్తి కంటే ట్రుజాన్ సోలార్ ద్వారా అయ్యే ఉత్పత్తి ఎక్కువ ఉంటుందని తద్వారా మన మిగులు ఉత్పత్తిని తిరిగి ప్రభుత్వానికి అందించే వెసులుబాటు కూడా ఉంటుందని, గత ఐదు సంవత్సరాలుగా మార్కెట్లోకి ఎన్నో సోలార్ కంపెనీలు వచ్చినప్పటికీ వినియోగదా రులకు నాణ్యమైన సేవలు అందించడంలో విఫలవ య్యాయని కానీ శ్రీ కావేరి ఎంటర్ప్రైజెస్ ద్వారా ఏర్పాటు చేసిన ట్రుజన్ సోలార్ ద్వారా అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సర్వీసులు అందజేయడం జరుగుతు ందని, తమ సంస్థ ద్వారా ఒకసారి సోలార్ ఇన్స్టాలేషన్ జరిగితే 30 సంవత్సరాల పాటు 24 గంటల సర్వీసు అందజేయడమే మా ప్రత్యేకత అని దానికనుగుణంగా వినియోగదారులకు వారి ఉత్పత్తి వినియోగం సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తకుండా ఒకవేళ తలెత్తితే నిమిషాల పాటు సమస్యను పరిష్కరించే విషయంలో భాగంగా ప్రతి ఒక్క వినియోగదారుడికి ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ఇవ్వడం జరుగుతుందని దాని ద్వారా ఆ వినియోగదారుడు తను ఇన్స్టాల్ చేసుకున్న సోలార్ సిస్టం ద్వారా ఎంత ఉత్పత్తి అవుతుంది ఎంత మిగులుతుంది అనేది తెలుసుకోవచ్చని, ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల సబ్సిడీ ద్వారా ట్రుజన్ సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ చేసుకుంటే 30 సంవత్సరాల పాటు విద్యుత్ బిల్లు నుండి విముక్తి లభించడమేగాక అదనంగా ఉత్పత్తి సోలార్ ఎనర్జీని ప్రభుత్వ రుసుము చెల్లించి తీసుకుంటుందని వారు తెలిపారు. పాల్వంచ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా సంస్థ మిగతా సోలార్ సమస్యలకు దీటుగా ఏ గ్రేడ్ సర్టిఫికేషన్ మరియు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ సర్టిఫైడ్ మెటీరియల్ వినియోగదారులకు అందజేస్తామని, వినియోగదారులకు 24 గంటల సర్వీస్ అందుబాటులో ఉంచేందుకు గాను ప్రత్యేకలి లిసాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సబ్సిడీ పొందేందుకుగాను పలు బ్యాంకులతో ఒప్పందం ఉందని, సబ్సిడీని మినహాయించి మిగతా రుసుమును వివిధ వాయిదా పద్ధతిలో చెల్లించుకునే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా గృహ అవసరాలకు అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తి కంటే సోలార్ ద్వారా ఎక్కువ ఉత్పత్తి అయ్యే అవకాశం ఈ ప్రాంత ఉష్ణోగ్రతల రీత్యా నిర్ధారించబడిందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 6000 కు పైగా గృహ వినియోగదారులకు సోలార్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ వినియోగానికి సృష్టి పలకడం జరిగిందని గృహ వినియోగంతో పాటు పారిశ్రామిక రంగ వినియోగదారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడడానికి మా సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రారంభించిన నాటినుండి నేటి వరకు జిల్లా ప్రజల ద్వారా ట్రుజన్ సోలార్ కి చక్కటి ఆదరణ లభిస్తుందని ఎవరికైనా మరింత సమాచారం కావాల్సినట్లయితే పాల్వంచ పట్టణంలోని లారీ ఓనర్ అసోసియేషన్ బిల్డింగ్ ప్రక్కనగల ట్రుజన్ సోలార్ షోరూమ్ నందు మరింత వివరాలు లభిస్తాయని ఆన్లైన్ ద్వారా సమాచారం కొరకైతే ఫోన్ నెంబర్లు 9704575999, 7386668806 సంప్రదించాలని కోరారు.




# టపాకాయల షాపులకు అనుమతి తప్పనిసరి

## – భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– దీపావళి పండుగ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకా యల దుకాణాలు ఏర్పాటు చేయదలచిన వారు తప్పని సరిగా సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. టపాకాయల వ్యాపారులు తమ దుకాణాల కోసం సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పినట్లయితే, ఎక్స్ప్లోజివ్ యాక్ట్%–%1884, రూల్స్%–%1933 (సవరణ%–%2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాకాయల దుకాణాలు నిర్ణయించిన ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆ ప్రదేశానికి సంబంధించిన ఎన్ఓసీ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలన్నారు. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించకూడదని, జనావాస ప్రదేశాలు, కళ్యాణ మండపాలు, సమావేశాల కేంద్రాలు వంటి ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేయవద్దని తెలిపారు. తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అన్ని శాఖల అనుమతి పత్రాలు పొందిన తరువాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి దుకాణదారు తమ సమీపంలో ఇసుక, తగినంత నీరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దీపావళి వేడుకలు సురక్షితంగా, ఆనందంగా జరుపుకునేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఆర్టీఐ ప్రతిజ్ఞ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– కేంద్రప్రభుత్వం జనరల్ అడ్మినిస్ట్రేషన్ జిపిఎం అండ్ ఎవర్ డిపార్ట్మెంట్ ఆదేశాలమేరకు సింగరేణివ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి పారదర్శకత, పౌరుల భాగస్వామ్యం, సుపరిపాలనను ప్రోత్సహించడం ఆర్టీఐ ప్రతిజ్ఞ ఉద్దేశమని ఇల్లందు ఏరియా ఎస్వోటు జీఎం రామస్వామి అన్నారు. ఆర్టీఐ ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులు, కార్మికసంఘ నాయకులతో కలిసి ఆర్టీఐ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ 2005లో సమాచార హక్కుచట్టం అమలుతో సంస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మరింతగా బలపడుతోందన్నారు. గత మూడునెలల కాలంలో సింగరేణి వివిధ ప్రాంతీయ కార్యాలయాలకు, ప్రధాన కార్యాలయానికి 150 కంటే ఎక్కువ ఆర్టీఐ దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువ భాగం ఉద్యోగ నియామకాలు, కాంట్రాక్టు పనుల టెండర్లు, పర్యావరణ చర్యలు, వైద్యసేవలు, గృహనిర్మాణ పథకాలపై సమాచారానికి సంబంధించిన వాటికీ ప్రజలు, ఉద్యోగులు అడిగిన సమాచారాన్ని చట్టపరంగా అందించడం ద్వారా సంస్థ విశ్వసనీయత పెరిగిందనీ పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టం అమలుతో అవినీతి తగ్గి సంస్థ పనితీరు మరింత బలపడిందని ప్రజాప్రతినిధులు, ఉద్యోగసంఘాలు కూడా ఈ చర్యను స్వాగతిస్తున్నాయనీ వారు తెలియజేశారు. ఆర్టీఐ వల్ల ప్రజలకు తమహక్కులు తెలుసుకునే అవకాశం లభిస్తోందనీ సింగరేణి అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజియం ఐఈడి గిరిధర్రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డీజియం పర్సనల్ అజ్మీరా తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, ఏరియా సర్వేస్ దిలీప్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, జగదేశ్, గుర్తింపుసంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా ఉంటాం

## -ఏలూరి శ్రీనివాసరావు



ఖమ్మం , సూర్య (మేజర్ న్యూస్): మున్సిపాలిటీ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న జే. ఏ.ఓ, ఏ.ఓ లకు గెజిటెడ్ హోదా కల్పించాలని ఏ.ఓ శివలింగం అధ్యక్షతన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జీ.జే . ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయి శతవర్ష జన్మదిన కార్యక్రమం ఖమ్మంలో సత్య సాయి ట్రస్ట్ అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు టీజీఇపిసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు కుల మతా వర్ణాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు అద్వితీయం.. వృద్ధాప్యంలో ఉన్న ఎందరో వృద్ధులకు ఈ ఆశ్రమం ఒక దేవాలయముగా ఉన్నది ఇక్కడ వారికి ఇస్తున్న సర్వీసు చాలా గొప్పది.. అంతేకాకుండా మెడికల్ క్యాంపు ఉచితముగా అన్ని రకాల సరుకులు మరియు రైస్ పేదవారికి అందించడం చాలా గొప్ప ఔదార్యం .. తప్పనిసరిగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు యావత్తు రాష్ట్ర ఉద్యోగులు పక్షాన తప్పక అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. పంచాయతీరాజ్ విభాగంలో ఎంపీఓగా చేసిన అరుణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీంద్ర ప్రసాద్ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనదన శ్రీనివాసరావు, టి జి ఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష బాబు సోషల్ వెల్ఫేర్ వార్డెన్ అసోసియేషన్ రుక్మారావు అస్లాం మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, ఉపేందర్, చంద్రకళ, సందీప్, ఆశాకుమారి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు నరకయాతనంగా మారిన ప్రయాణం

-ధ్వసం అయినా రహదారులు..
-పట్టించుకోని భద్రాచలం ఎమ్మెల్యే.
-ఇసుక లారీలతో
బెంబేలెత్తి పొత్తున్న ప్రజలు..
-భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి వైపు కన్నెత్తి
చూడని మంత్రులు
- వందలాది ఇసుక లారీలు తో పెద్ద పెద్ద
గుంతల మయంగా మారిన రహదారులు
- రహదారుల నిర్మాణం కోసం ఎమ్మెల్యే
వెంకట్రావు చొరవ చూపాలి
-బిఆర్ఎస్‌నేత
రావులపల్లి రాంప్రసాద్ డిమాండ్



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా వందలాది ఇసుక లారీల తిరగడం కారణంగా పూర్తిగా రోడ్లు ధ్వసంఅయి ప్రజలు ప్రయాణం నరకయాతనంగా మారిందని టిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లో ఉన్న ఏజెన్సీ సంప దను మహానగరాలకు వందలాది లారీల ద్వారా తరలించి కోట్లాది రూపాయలు దోసుకుంటున్న బడా బాబులకు కాంగ్రెస్ పెద్దలు ఇసుక ర్యాంపుల కు పర్మిషన్ ఇచ్చి ఏజెన్సీ ప్రాంతాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసి భద్రాచలం సైతం అభివృద్ధికి ఆమడ దూరం చీకటిలో నెట్టివేశారని రావులపల్లి ధ్వజమెత్తారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి పట్ల మంత్రులు ఆసక్తి చూపకపోవడం శోషనీయం అన్నారు. ఇసుక లారీల వలన పెద్దపెద్ద గోతులు పడి కనీసం వైద్యం కోసం భద్రాచలం వెళ్లడానికి ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అండతో టే వందలాది లా ఇసుక లారీలు నడుస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం వెంకట్రావుకు ఓట్లు వేసి గెలిపిస్తే ఉన్న అభివృద్ధి మరింత వెనక్కు నెట్టివేశారని ఆయన ఆరోపించారు. ఇకనైనా ఇసుక లారీలు నిలిపివేసి రోడ్లు బాగు చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని, ప్రజా అభివృద్ధి కోసం బిఆర్ఎస్ సైతం ప్రజలతో కలసి పోరాటానికి సిద్ధంగా ఉందని రావులపల్లి రాంప్రసాద్ తెలియజేశారు. స్థానికంగా ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఇసుక లారీల వ్యవహారంపై నోరు మెదపకపోవడం విచిత్రంగా ఉందని. కనీసం గర్భిణీలు బాలింతలు అత్యవసరమైన వైద్యం కోసం పేషెంట్లు భద్రాచలం ఆస్పత్రికి రాకుండా ఇసుక లారీలతో రహదారులు మూసి వేయబడి ఉంటుందని ఈ క్రమంలో ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఇసుక లారీల వలన ధ్వసం అయిన ప్రధాన రహదారులు నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు వెంటనే చొరవ చూపాలని రావులపల్లి కోరారు.

# ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ని సన్మానించిన కాంట్రాక్ట్ ఉద్యోగులు

-సంస్థ లాభాల్లో రూ 5,500 ఇప్పించిన
కృషిచేసిన ఐఎన్టియుసి
-హర్షం వ్యక్తం చేసిన కాంట్రాక్ట్
కార్మికులు , కుటుంబ సభ్యులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కిష్టారం ఓసి లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రజా పాలనలో గుర్తించి తెలంగాణ ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మెన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొట్ట మొదటి సారి కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కార్మికులకు లాభాల వాటా నుండి రూ 5వేలతో మొదలుకొని ఈ సంవత్సరం రూ 5,500 బోనస్ ఇప్పించినదుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు ఉద్యోగులు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు యూనియన్ అండగా ఉంటుందని తెలియజేస్తూ ఐఎన్టియుసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి పిట్ సెక్రెటరీ బాలాజీ, గద్దె మురళి కృష్ణ, అవునురి రాజేశ్వరరావు, అఫ్రోజ్, గుడిపల్లి శ్రీనివాస్, నజీర్, రంగినేని శ్రీనాథ్, కిష్టారం ఓసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బాజీ, సాహెబ్, వేణు, రమేష్ , వెంకటనారాయణ, వినోద్, మణికంఠ, శ్రీనివాస్, ధనలక్ష్మి, వెంకటరమణ, నాగేశ్వరావు, నాగరాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రాజు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గోవు పర్యావరణ పరిరక్షణ శాస్త్రీయ విజ్ఞాన పరీక్షలకు విద్యార్థుల ఎంపికలు



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–గో సేవా విభాగం తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గోవు పర్యావరణ పరిరక్షణ శాస్త్రీయ విజ్ఞాన పరీక్షలు ఇల్లందులో జరిగాయి. గో సేవా విభాగం తెలంగాణ జిల్లా బాధ్యులు స్వామి నాయుడు సూచన మేరకు ఇల్లందు పరిధిలో పరీక్ష నిర్వాహకులు పర్యావరణ వేత్త తెలంగాణ ప్రభుత్వం జంతు సంక్షేమ బోర్డు మాజీ సభ్యుడు గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పర్యవేక్షణలో జరిగాయి.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జేబీఎస్ హైస్కూల్, మెయిన్ రోడ్ ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఉన్నత పాఠశాల ఓల్డ్, జిల్లా పరిషత్ హై స్కూల్ సుభాష్ నగర్, గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల సుదిమల్ల, మాస్టర్ మైండ్స్ హై స్కూల్ సుభాష్ నగర్, శ్రీ సరస్వతి విద్యాలయం సుభాష్ నగర్ 9 పరీక్ష కేంద్రాలలో 49 మంది విద్యార్థులు మూడో లెవెల్ రాష్ట్రస్థాయిలో పాల్గొనుటకు అర్హత పొందారని వారికి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సుద్ధిమల్ల లో రాష్ట్రస్థాయి పాల్గొనుటకు నియమ నిబంధనలతో పాటు జ్ఞాపికలను బహుకరించారనీ పరీక్ష నిర్వహికులు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తెలిపారు. ఇందులో నెగ్గిన వారు రాష్ట్రస్థాయి పరీక్షలో పాల్గొన్నటకు ఈ నెల 15న స్వర్ణ భారతి హై స్కూల్ రామవరం కొత్తగూడెం లో పాల్గొన వలసి ఉంటుందని రాష్ట్రస్థాయి విజేతలకు ప్రశంసాపత్రాలు అవార్డుల తో పాటు మొదటి బహుమతి రూ 1లక్ష, రెండవ బహుమతి రూ 50వేలు, మూడవ బహుమతి రూ 25వేలు హైదరాబాదులో అందజేస్తారని డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి నాయుడు గ్రావిటీ స్కూల్ టేకులపల్లి డైరెక్టర్ పునియా నాయక్ శ్రీమతులు శిరీష హిందీ ఉపాధ్యాయ కురాలు నాగేశ్వరిజీ, భానోత్ గంగ, యాని ఎయేల్య, సర్వేశ్వరరావు, ఎండి అబ్దుల్ నయీమ్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

-బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లో ఓడించండి
-బీసీ నాయకుడు గాదెగోని వెంకటేష్ గౌడ్



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– బీసీలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని జీవో నెంబర్ 9 సాధ్యం కాదని తెలిసిన జీవోను తీసుకువచ్చి 42% ఇచ్చినట్లు బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ చూపుతుందని ఇది ముమ్మాటికీ బీసీలను మోసం చేయడమేనని బీసీ నాయకుడు గాదెగోని వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వం అడ్డదారిన జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చిందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా తీసుకువచ్చిన జీవో చెల్లదని తెలిసినా కూడా బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవటం కోసమే అడ్డదారిన ప్రభుత్వం పోతుందని విమర్శించారు. గవర్నర్ వద్ద బీసీ బిల్ పెండింగ్లో ఉన్నప్పుడు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవోను ప్రభుత్వం ఎలా తీసుకువస్తుందని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చినంక స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గిరిజన వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్,అవుట్ సోర్సింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనం లేక పదినెలల నుండి జీతాలు రాక పస్తులు ఉంటున్న కార్మికులు.
-గత ఎనిమిది రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కరకగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీ వర్కర్ల ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్ మాట్లాడుతూ కార్మికులకు మద్దతుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత 20 రోజుల నుంచి కార్మికులు సమ్మెలో ఉండడంతో విద్యార్థులు పస్తులు ఉండటంతో పాటు వంట మనుషులుగా మారినటువంటి పరిస్థితి ఆశ్రమ పాఠశాలలో కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే వర్కర్ల జీతాలు వెంటనే విడుదల చేయాలని, వారికి పని భద్రత కల్పించాలని, వారి పని దగ్గర ప్రమాదంలో ఏదైనా జరిగి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇతర కార్యక్రమాల కొరకు రూ 50,వేలు ఇవ్వాలని, వారికి హెల్త్ బెనిఫిట్స్ అందజేయాలని, ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డైలీ వేర్ వర్కర్లతో చర్చలు జరపాలని వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థులతో కలిసి ఐటిడిఏ ముట్టడిస్తామని తెలియజేశారు.

# లచ్చాపురం పామాయిల్ రైతు యాట్ల వెంకమ్మకు ఘన సన్మానం..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – పామాయిల్ పంట సాగులో అధిక దిగుబడులు సాధిస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మండల పరిధిలోని లచ్చాపురం గ్రామానికి చెందిన యాట్ల వెంకమ్మను అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఆదివారం జరిగిన పామాయిల్ రైతుల సమ్మేళనం కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వాసం లక్ష్మీ శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహిళా రైతు యాట్ల వెంకమ్మను ఆమెకున్న పామాయిల్ పంట గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్గానిక్ ఎరువులను వాడుతూ ఎకరానికి 14 టన్నులు పామాయిల్ పంట దిగుబడిని సాధిస్తున్నానని వెంకమ్మ మంత్రి తుమ్మలకు తెలిపారు మంత్రి అభినందించి రైతులు మహిళా రైతు వెంకమ్మను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.



# ఏఐసీసీ అబ్జర్వర్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– గాంధీభవన్లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సంగటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమానికి ఖైరతాబాద్ జిల్లాకు ఏఐసీసీ అబ్జర్వర్ గా హాజరైన శక్తిసింహ గోయల్ కు పిసిసి అబ్జర్వర్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు సికింద్రాబాద్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రోహిన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. నూతన డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ నియమించిన అబ్జర్వర్స్ పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, మేయర్ విజయ లక్ష్మి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ బాయ్ ,లక్మణ్ యాదవ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు, మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 14న బీసీల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 14న బీసీల రాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బంద్ కు మద్దతు తెలపాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా చొరవ చూపాలని, బంద్ రోజున వ్యాపార సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా మూసివేయాలని, ప్రజలందరూ బంద్ విజయవంతం చేయాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బీసీ కుల సంఘాల నాయకులు నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేష్, తౌడోజు బిక్షమయ్య, గాడేపల్లి రాములు, చిర్రా వెంకటయ్య, డోర్నాల శ్రీను, లక్కినేని వెంకన్న, కట్టుకొజ్వల సురేష్, ఉరిమెళ్ళ యదాచారి, అనంతుల వెంకన్న, పి హరినాథ్ బాబు, లక్కినేని వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, ఎన్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జీ ఎఫ్ స్టేట్ టోర్నమెంట్ లో సిల్వర్ మెడల్ సాధించిన జై ప్రశాంత్ పాల్

**–అభినందించిన నిర్వాహకులు తైక్వాండో కోచ్ లు**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 9,10,11నిజామాబాదులో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 తైక్వాండో స్టేట్ లెవెల్ కాంపిటేషన్ నిర్వహించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పెండెం జై ప్రశాంత్ పాల్ మంచి ప్రతి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మక్బుల్ హుస్సేన్ సెక్రటరీ ఎల్ రమేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతని జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని ముందు ముందు నేషనల్ లెవెల్‌లో కూడా మంచి ప్రతిభ కనబరచాలని కొనియాడారు. ఈ సందర్భంగా కోచ్ యాకుబ్ పాషని ఆర్గనైజింగ్ సెక్రటరీ టి రవి కిరణ్‌ని మెచ్చుకుంటూ భద్రాద్రి కొత్తగూడెంలో తైక్వాండో నే కాక చాలా రకమైన క్రీడల అభివృద్ధికి జిల్లా క్రీడా కార్యాలయ శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఎంతో రుణపడి ఉంటామని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఎన్ని రకాల క్రీడలు అభివృద్ధి చెందుతున్నందుకు తనకెంతో కన్నుల పండుగ ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఐఎస్ జిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లోగాని శ్రీనివాస్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– నిస్వార్థ సేవే లక్ష్యం గా,పర్యావరణ పరిరక్షణ,సమాజ హిత కార్యాచరణ తో పని చేస్తున్న ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్ జిఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా లోగాని శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు.ఆదివారం రాత్రి వరకూ కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని సింగరేణి చిల్డ్రన్స్ పార్కులోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బిఎస్ జి ) సింగరేణి కార్యాలయం లో ఐఎస్ జిఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమ్మేళనం జరిగింది.సింగరేణి జీఎం వెల్ఫేర్ జివి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐఎస్ జిఎఫ్ జాతీయ అధ్యక్షుడు (ఎగ్జిక్యూటివ్) మ్యాక్ మిక్కి ప్రధాన పర్యవేక్షకుడుగా పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లోగానిశ్రీనివాస్ పేరును మిక్కి ప్రతిపాదించగా, ఎస్ జిఎఫ్ నూతన జిల్లా అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శి లుగా ప్రమాణ స్వీకారం చేసిన పత్స రామకృష్ణా రావు,చిట్టిమళ్ళ శ్వేతా బ్రహ్మంచారి బలపర్చగా,అందరూ ఆమోదం తెలిపారు.ఎస్ జిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లోగాని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు జాతీయ అధ్యక్షులు మ్యాక్ మిక్కి ప్రకటించారు.

# కొమరం భీంకు ఘన నివాళులు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలో కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భీం విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, జండా ఎగరవేశాలు. ఈ సందర్భంగా మాట్లాడారు. భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు.కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి గిరిజన పౌరుడు నడుం భిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ కల్తి సత్యనారాయణ, మండల అధ్యక్షులు జోగప్రసాద్, మాడే రామకృష్ణ, నాయకులు ఈసాల రవి దొర, నవీన్, అనిల్, రవీందర్, దేవరాజు, వెంకటేశ్వర్లు, నాగరాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపంటకు మద్దతు ధర రూ 15వేలు ప్రకటించాలి.

టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–పత్తి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ 15వేలు ప్రకటించాలనిసేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టేకులపల్లిలో ఆయన మాట్లాడారు.ఈ ఏడాదివాతావరణ పరిస్థితులు,పెరిగినఎరువులు,పురుగుమందుల ధరలు, రైతులపై తీవ్రమైన భారం పడిందన్నారు. పత్తి పంట సాగు చేస్తున్న చిన్న, మధ్యతరగతి రైతుల పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర రైతులకీ సరిపడదని, పత్తి క్వింటాకు రూ15వేలు మద్దతు ధరను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని గుర్తించి, వారి చెమటతో పండించిన పత్తికి న్యాయమైన, ధర అందించడం ప్రభుత్వ ధర్మమన్నారు. పత్తి రైతులకు కనీస మద్దతు ధర రూ15వేలు ప్రకటించకపోతే సేవాలాల్ సేన రైతులతో కలిసి, ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**-145 మంది రోగులకు వైద్య సేవలు అందించిన వైద్యులు**
**-ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు ఉపాధి**
**-ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు మరింత అందుబాటులో అధునాతనమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అన్నారు.సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 34వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 145 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ,మూత్రపిండాల వ్యాధులు,మూర్ఛ వ్యాధులు,పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 39 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.బీపీ, షుగర్,గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతినెల ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపిస్తుందన్నారు. బీపీ షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు గురైన రోగులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలిపారు.ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన కంప్యూటర్ శిక్షణను నిరంతరం కొనసాగించడంతోపాటు, రెండో విడత కుట్టు మిషన్ శిక్షణను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.వైద్య శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వినోద్ బాబు మురకొండ ఎంబీబీఎస్,ఎండి, డిఎం నెఫ్రాలజిస్ట్,డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్, ఎంఎస్,ఆప్తమాలజీ (నేత్ర వైద్య





నిపుణులు)కు బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు,తానీషాకు ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. డాక్టర్ మురకొండ వినోద్ బాబు మాట్లాడుతూ...ఎన్టీఆర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వీ రామిరెడ్డి,కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు ,వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి : పలువురు వక్తల పిలుపు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

అసమానతలు లేని సమాజానర్ నిర్మాణానికి కృషి చేయాలని పలువురు వక్తలు పిలిపించారు పిలుపు ఇచ్చారు ఇచ్చారు పిలుపునిచ్చారు. బామ్ సేఫ్ ఆధ్వర్యంలో ఆదివారం టిటిడిసిలో నిర్వహించిన సదస్సులో పలువురు వక్తలు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మొదటి చైర్మన్ బిఎస్ రాములు మాట్లాడుతూ సామాజిక చైతన్యమే కాకుండా రాజకీయ చైతన్యం తప్పనిసరిగా ఉండాలని ఈ చైతన్యానికి రాజ్యాంగం చదవడం ఆర్టికల్స్ను గుర్తుపట్టుకోవడం మన తక్షణ కర్తవ్యాలు కావాలా అన్నారు. ఎమ్మార్పీఎస్ బలమైన నిర్మాణం ఉన్న చోటనే మందకృష్ణ మాదిగ ఓడిపోవడానికి కారణం రాజకీయ చైతన్యం కొరవడం అని ఉదాహరించారు.




మన సాధికారతకు రాజకీయ చైతన్యం తోపాటు పార్టీ లేదా సంస్థ లలో పని చేసే కార్యకర్తలను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. రాజ్యాంగ అవగాహన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , రచయిత దొండి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గురించి అనేక భాష్యాలు చెబుతున్న మేధావులు ప్రజాస్వామ్యం గురించి వక్రీకరించిన మాటలను పల్లె వేస్తున్నారని , అదేవిధంగా ఉత్పత్తి బి పంపిణీ గురించి కూడా ప్రజలకు వాస్తవాలు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారని పేర్కొంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ టీ ఓ ) కారణం గానే భారత దేశ ఆర్థిక రాజకీయ పరిస్థితులు నిర్వీర్య అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బామ్ సే ఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు గుండ్ల విజయ కుమారి మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రసంగాలు చేసిన వారి జ్ఞానం ను పొందుతూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా పెద్దన్న మాట్లాడుతూ రాజకీయ ప్రజాస్వామ్యం ద్వారానే సామాజిక



ప్రజాస్వామ్యాన్ని తద్వారా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించగలమన్నారు. ఈ దిశగా కార్యాచరణ ఉండాలని సూచించారు. బామ్ సేఫ్ నాయకులు సుగుణ రావు, శ్రీనివాస్, శత్రు నాయక్ ,గోవర్ధన్, వీరన్న , బానోతు సోమ్లా , ఎం. రాణి తదితరులు ప్రసంగం చగా కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో శాతవాహన ఎక్స్ప్రెస్ నిలపాలని కిషన్ రెడ్డికి వినతి పత్రం.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో విజయవాడ సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన ఎక్స్ ప్రెస్ ను నిలుపుదల చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మాజీ ఇంజనీరింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు, ప్రయాణికుల సంక్షేమ సంఘం తెలంగాణ అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు ఎర్రుపాలెం మండల ప్రయాణికుల సంఘం నాయకులతో కలిసి ఆదివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు కిషన్ రెడ్డికి స్టేషన్ విశిష్టత గురించి వివరించారు. ఇంటర్ స్టేట్ రైల్వే స్టేషన్,తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కి ముఖద్వారం అయిన ఎర్రుపాలెం స్టేషన్ లో విజయవాడ-సికింద్రాబాద్ నడిచే శాతవాహన ఎక్స్ప్రెస్ ఆపించాలని కోరారు. ఈ స్టేషన్ ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ మొదటి రైల్వే స్టేషన్ అని, తెలంగాణ రాష్ట్రానికి చివరి రైల్వే స్టేషన్ అని వివరించారు. ఈ స్టేషన్ నుండి నిత్యం రెండు రాష్ట్రాల ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు సాగిస్తారని వారి యొక్క అవసరాల నిమిత్తం శాతవాహన ఎక్స్ప్రెస్ ఎర్రుపాలెంలో నిలుపుదల చేయించాలని వివరించారు. శాతవాహన విజయవాడలో ఉదయం 6 గంటలకు బయలుదేరి ఖమ్మం ఏడు గంటలకు వరంగల్ 9:30 నిమిషాలకు చేరటం వల్ల సికింద్రాబాద్ మధ్యాహ్నం12:30 చేరుతుందని దీంతో ఈ ప్రాంత రైల్వే ప్రయాణికు ఎంతో టైం కలిసి వస్తుందని వివరించారు. అంతేకాకుండా మరల సికింద్రాబాద్లో 4:15 నిమిషాలకు బయలు దేరి ఏర్రుపాలెం 9 గంటలకు చేరడం ప్రయాణికులకు ఎంతో సమయం కలిసి వస్తుంది.ఎర్రుపాలెం మండలం చుట్టుపక్కల ఆంధ్ర మండలాల ప్రయాణికులు రాత్రికి ఇంటికి చేరుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ స్టేషన్ ద్వారా మండల ప్రజలతో పాటుగా ఆంధ్ర మండలాలైన కంచికచర్ల వీరులపాడు,జి కొండూరు, మైలవరం,విస్సన్నపేట, గంపలగూడెం,ఏ కొండూరు ప్రయాణికులు ఎంతో సమయం కలిసి వస్తుందని వివరించారు.నిత్యం పై చదువుల కోసం ఖమ్మం, వరంగల్ వెళ్లే విద్యార్థులకు కూడా శాతవాహన రైలు వలన ఉపయోగంగా ఉంటుందని ఈ విషయాలను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకొని పోయి వెర్రుపాలెంలో శాతవాహన నిలుపుదల చేయించాలని కిషన్ రెడ్డిని కోరారు.దీనిపై ఇప్పటికే విజయవాడ పార్లమెంట్ సభ్యులకు,బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి,ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,ఖమ్మం బిజెపి పార్లమెంట్ నాయకులు తాండ్ర వినోద రావు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి,రైల్వే జనరల్ మేనేజర్ ఎర్రుపాలెం వచ్చిన సందర్భంలో,రైల్వే శాఖమంత్రులకి వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు.కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి ఎర్రుపాలెంలో శాతవాహన ఆగేందుకు తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి వారికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఏఐసిసి కార్యదర్శి మహేందర్ కు వినతి పత్రం

**-అందించిన ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త సీతారాములు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త సీతా రాములు ఆదివారం పెవి లియన్ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కు వెళ్లి ఏఐసిసి కార్యదర్శి మహేందర్ ను కలిసి తనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు . గత 45 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని , ఎలాంటి మచ్చలేని వ్యక్తిగా పేరు ఉందని , అలాగే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని , నాకు ఖమ్మం జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందానని కావున నాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని ఏఐసిసి కార్యదర్శి మహేందర్ ను కోరారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ వి రమణ , రామారావు , పాల్వంచ కృష్ణ , సంగయ్య , రంగధామం , బాలకృష్ణ , గురవయ్య , యల్లయ , జానయ్య , వేణు మరియు వివిధ రంగాల కార్మికులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .